
# మంత్రి నారా లోకేష్ ను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం కుమార్



టౌన్ రిపోర్టర్ గూడూర్, పెన్ పవర్, ఫిబ్రవరి 16. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్. పాశిం సునీల్ కుమార్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నారా లోకేష్ ఆదివారం తిరుపతి విమానాశ్రయం నుండి నేరుగా స్వర్ణ భారత్ ట్రస్ట్ కు చేరుకున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి డాక్టర్. ముప్పవరపు వెంకయ్య నాయుడు మనవడి పెళ్లి రిసెప్షన్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ నారా లోకేష్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. గూడూరు నియోజకవర్గ పరిస్థితులను వివరించారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప

## అన్నమయ్య జిల్లా

# టిక్కెట్లు ఆదాయం తప్ప భక్తులకు సౌకర్యాలు ఎక్కడ.?









**150 రూపాయల దర్శన టిక్కెట్ల కోసం ఎండలోనే భక్తులు.!**

చిత్తూరు జిల్లాలోని ప్రముఖ దేవాలయం అయిన శ్రీ వరసిద్ధివినాయక స్వామి వారి దర్శనానికి భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. స్వామివారి దర్శనం కోసం దేవాలయం వారు అతి శీఘ్ర దర్శనం పేరుతో 150 రూపాయలతో టిక్కెట్లు విక్రయించడం జరుగుతోంది. అయితే భక్తులు సదురు టిక్కెట్ల కొసం ఎండలో నిలబడడం జరుగుతోంది. అధికారులు స్పందించి భక్తుల కోసం క్యు లైన్ పెద్దగా ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నారు.

# గోవు పోరంబోకు స్థలంను మాకు ఇప్పించండి

- ఎమ్మెల్యేకు ముద్దుమూడి గ్రామ వాసులు వినతి



శ్రీకాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 16. పశువులకు మేతగా ఉన్నటువంటి గోవు పోరంబోకు స్థలంకు పశువుల మేతగా ఇప్పించాలని కోరుతూ ముద్దుమూడి గ్రామ హరిజనవాడ గ్రామ కాపురస్తులు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదివారం శ్రీకాళహస్తి మండలం, మంగళపురి పంచాయతీ ముద్దుమూడి గ్రామ హరిజనవాడ గ్రామ కాపురస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ మంగళపురి పంచాయతీ ముద్దుమూడి గ్రామంలో 200 కుటుంబాలు కాపురం ఉంటున్నారని, అందరవి వ్యవసాయ కుటుంబాలు అని తెలిపారు. పశువులు, మేకలు, గొర్రెలు సుమారు 1000 జీవాలు ఉన్నాయని, అందుకు తిరుగుటకు మేతకు పోవుటకు ఎటువంటి స్థలం, అడవులు గానీ, పొలాలు గానీ ఏమీ లేదని అవేదన వ్యక్తం చేశారు. ఇందుకు శ్మశానం కూడా అందులోనే ఉందని, పొలములకు పోవుటకు బండి బాట, చెరువుకు రెండు కలుజులు నీరు పోవుటకు మార్గం ఈ స్థలంలోనే ఉందని తెలిపారు. సుమారు 120 సంవత్సరరములుగా ఈ స్థలమును ఆధారంగా వాడుకొని గ్రామస్తులు బ్రతుకుతున్నట్లు తెలిపారు. సర్వే నెం. 51/3 లో ఎ. 10.66 సెంట్లు గా భూమిని గ్రామస్తులందరము గోవు పోరంబోకుగా చూసుకోంటూ ఉన్నామని, ఎటువంటి రాజకీయ నాయకులు ఈ స్థలం జోలికి పోలేదని, కానీ 2023 వ సంవత్సరములో ప్రభుత్వం వారు బెటాలియన్ వాళ్లకు పట్టా ఇచ్చియున్నారని తెలిపారు. 5 ఎకరములు స్థలమును ఎంఆర్‌ఓ శ్రీకాళహస్తి పట్టా ఇచ్చివున్నారని, కావున దయ వుంచి మా గ్రామమునకు వచ్చి ఈ స్థలమును పరిశీలించి మా బాధను, మా ఇబ్బందులను గమనించి మా గ్రామమునకు న్యాయం చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిని వేడుకున్నట్లు ముద్దుమూడి గ్రామ హరిజనవాడ గ్రామ కాపురస్తులు తెలిపారు. అలాగే ఈ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు, ఆర్‌డిఓకు, శ్రీకాళహస్తి ఎంఆర్‌ఓకు కూడా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ లోన్లకు 19వ తేదీన ఇంటర్వ్యూలు



కలసపాడు ఫిబ్రవరి 16 పెన్ పవర్. కలసపాడు మండలంలోని బీసీ కార్పొరేషన్ పరిధిలో ఇస్తున్న లోనులకు సంబంధించి దరఖాస్తుదారులకు 19వ తేదీన ఇంటర్వ్యూ ని ర్వహిస్తామని ఎంపీడీవో మహబూబ్బి తెలిపారు. అధికారులు నిర్దేశించిన సమయానికి సంబంధించిన కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు బ్యాంక్ ఎకౌంట్ ఇలా ప్రతి కాఫీ రెండు సెట్లు తయారు చేసి ఇవ్వాలని తెలిపారు.

# ఇది కార్పొరేట్ల భజన బడ్జెట్ వామపక్షాలు



శ్రీకాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 16: కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, పెత్తందారులకు లాభం చేకూర్చే విధంగా ఉందనీ, ఏమాత్రం ప్రజారంజకంగా లేదని వామపక్ష నేతలు విమర్శించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో ఆదివారం సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి, సంపన్నులకు రాయితీలు పెంచి సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. దేశంలో 200 మంది శతకోటీశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలనీ, కార్పోరేట్ పన్ను పెంచాలనీ, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర హామీ కల్పించాలనీ, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐ ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 50 శాతం నిధులు పెంచాలనీ, ఆరోగ్యం, విద్యా రంగాలకు జిడిపిలో మూడు శాతం చొప్పున కేటాయించాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీని పెంచాలన్నారు, ఎస్సీ, ఎస్టీ రంగాలకు, మహిళా సంక్షేమానికీ, స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని సూచించారు. ప్రత్యామ్నాయ ప్రతిపాదనలతో పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, దాసరి జనార్ధన్, పెనగడం గురవయ్య, కుమార్, వెలివేంద్రం, సిపిఐ నాయకులు రోడ్డా గోపి, శివకుమార్, న్యూ డెమోక్రసి నాయకులు తాలేటి రామచంద్ర, చందమామల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముక్కంటి సేవలో హెూంమంత్రి అనిత







శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 16. దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవక్షేత్రం అయిన శ్రీకాళహస్తి స్వామి వారి దర్శనార్థం రాష్ట్ర హెూంమంత్రి వంగలపుడి అనిత వారు విచ్చేశారు. వారికి శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద వేద పండితులు స్వామీ వారి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా తెలుగు యవత్ అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్, చిత్తూరు పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కార్జల అరుణా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడ, ఆలయ పిఆర్వో రవి, ఆలయ అధికారులు, వేదపండితుల తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చాలి.

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 16.**వైయస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా నామకరణము చేయాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.
ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ క్రీస్తు శకం 1808 లో కడప జిల్లా ఏర్పాటయిందన్నారు.
కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి నిలయమైన తిరుమలకు తొలి గడప కడప.అందువల్ల జిల్లాకు కడప జిల్లా అని పేరు పెట్టడం జరిగింది.
క్రీస్తు శకం 2010 వరకు జిల్లాను కడప జిల్లా అనే పిలిచేవారు.
19-8-2005 న ఇంగ్లీష్ లో సి యు డి డి ఏ పి ఏ హెచ్ బదులు కే ఏ డి ఏ పి ఏ అని స్పెల్లింగ్ మార్చడం జరిగింది
వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం 8-7-2010 న ఆయన జ్ఞాపకార్థం కడప జిల్లా పేరు మార్చి వైఎస్సార్ జిల్లా అని పేరు పెట్టడం జరిగింది.
అప్పుడే వైఎస్సార్ కడప జిల్లా అని పేరు పెట్టివుంటే సరిపోయేది.
కానీ దురదృష్ట వశాత్తూ కడప అనే పేరును పూర్తిగా తొలగించడమయింది.
ఈ చర్య వేంకటేశ్వర స్వామి కి అపచారం చేయడమే అవుతుంది.
క్రీస్తు శకం 1792 లో నెల్లూరు జిల్లా ఏర్పాటయింది.2008 జూన్ 4 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అని పేరు మార్చడం జరిగింది.కానీ నెల్లూరు పేరును కొనసాగించడం జరిగింది.
2022 ఏప్రిల్ 4 న కోనసీమ జిల్లా ఏర్పాటయింది.2022 ఆగష్టు 2 న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కొన సీమ జిల్లా అని పేరు పెట్టడం జరిగింది .కానీ కోనసీమ పేరును కొనసాగించడం జరిగింది.
అదేవిధంగా వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లా గా మారిస్తే అటు వేంకటేశ్వర స్వామి కి గుర్తుగా,ఇటు రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థంగా వుంటుంది.
కాబట్టి వైఎస్సార్ జిల్లా పేరును వైఎస్సార్ కడప జిల్లాగా మార్చాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ల

## 100 లేదా 112 కు కాల్ చేస్తే నిమిషాల్లోనే కాపాడతాం. ఆంధ్రప్రదేశ్ డిజిపి గుప్తా.



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్. ఫిబ్రవరి 16**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరగాల నుంచి ఏదైనా ఉప్పు వాటిలితే వెంటనే 100 లేదా 112 కు కాల్ చేయాలని డీజీపీ హరీష్ గుప్త తెలియజేశారు.
నిమిషాల వ్యవధిలోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొనే కాపాడతారని ఆయన చెప్పారు. నేరాలకు పాల్పడితే ఎటువంటివారినైనా ఉపేక్షించి వదిలేసే ప్రసక్తే లేదని ఆయన తెలియజేశారు. మహిళలు , వృద్ధులు,చిన్నారులు మొదలైన వారి భద్రత కోసము కట్టుబడి ఉన్నాము అని ఆయన తెలియజేశారు. అలాగే పిల్లలు ఏం చేస్తున్నారో ఒకసారి మీరు గమనిస్తూ ఉండాలి అని అలాగే సమాజంలో జరిగేటటువంటి నేరాలను అరికట్టడంలో బాధ్యతగా, జాగ్రత్తగా ప్రవర్తించాలని , సమాజం కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన కొనియాడారు

## నూతన వధూవరుల జంటలను ఆశీర్వదించిన -పుత్తా నరసింహారెడ్డి పెద్దాయన.





**పెన్ పవర్ కమలాపురం ఫిబ్రవరి 16.**డి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో తేజ్ మరియు మల్లిక నూతన వధూవరులను ఆశీర్వదించిన
టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర్సింహా రెడ్డి కమలాపురం ఇన్చార్జి తదనంతరం కమలాపురం టౌన్ కు చెందిన రెడ్డయ్య గారి కుమారుడు రాజేష్ మరియు వెన్నెల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన
కమలాపురం టిడిపి ఇన్చార్జి పుత్త నరసింహారెడ్డి తో పాటు కమలాపురం నియోజకవర్గపు టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొని నూతన జంటలను ఆశీర్వదించారు.

# శ్రీకృష్ణదేవరాయలు గొప్ప పరిపాలనాధ్యక్షుడు



- మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ భాష
- ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 534 వ జయంతి వేడుకలు

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప ఫిబ్రవరి 16.**స్థానిక నగరంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ (కృష్ణ థియేటర్) వద్ద శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కడప నగరం కే.సురేష్ బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష మాట్లాడుతూ%ొ%శ్రీకృష్ణదేవరాయల 534 వ జయంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళర్పించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశ చరిత్రలో మధ్యయుగ రాజుల్లో శ్రీకృష్ణదేవరాయలు మహా కీర్తి శాలిని పేర్కొన్నారు. ఆయన పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూ మంచి పరిపాలకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి రాజనీతిజ్ఞుడు, సాహితీ సమారంగణ సార్వభౌముడు తెలుగు భాష కోసం పాటుపడటం మనకెంతో గర్వకారణమన్నారు. అంతే కాకుండా తన పరిపాలనలో వ్యవసాయానికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి చెరువులు, కుంటలను తవ్వించడం, గొలుసుకట్టు కాల్వల నిర్మాణం ద్వారా వ్యవసాయాన్ని ప్రోత్సహించి దక్షిణ భారత దేశంలో కరువు లేకుండా చేసి దేశవ్యాప్తంగా ప్రపంచ చరిత్రలో ఖ్యాతి గడించారన్నారు.శ్రీ కృష్ణ దేవరాయలు అనేక రకాలుగా ప్రజలకు సేవలంచింది ఆదర్శంగా నిలిచిన ధీరుడన్నారు. తెలుగు ఖ్యాతిని దేశ వ్యాప్తంగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా వ్యాపింప చేసిన ఉన్నతమైన వ్యక్తి అని అన్నారు. అదేవిధంగా దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పిన మహానుభావుడని అన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చిన తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించారన్నారు. ఆయన పరిపాలనలో ప్రజలందరూ సుఖశాంతులతో మెలిగారన్నారు. శ్రీకృష్ణదేవరాయల సేవలను స్మరించుకుంటూ మనమంతా ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, అమరప్ప, రాము,యానాదయ,కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు ఐస్క్రీమ్ రవి, మహమ్మద్ షఫీ, మల్లికార్జున కిరణ్, బసవరాజు, శ్రీరంజన్ రెడ్డి, రామచంద్రయ్య, రామ్ లక్ష్మణ్ రెడ్డి,లక్ష్మయ్య, జిలాన్, ఆరీఫ్, రెడ్డి ప్రసాద్, గంగరాజు, మాజీ కార్పొరేటర్ బాల్కొండయ్య ఓర్సు, నాయకులు దాసరి శివ, తోటా కృష్ణ, దేవి రెడ్డి ఆదిత్య, రమేష్ రెడ్డి, సుదర్శన్ రాయల్, భాస్కర్,రామ్మోహన్ రెడ్డి, వెంకట్ సుబ్బయ్య, జయచంద్రారెడ్డి, కంచుపాటి బాబు,అబ్దుల్ రఫ్,అబ్దుల్ సుభాన్, అమరేశ్వర్ రెడ్డి,రమేష్, అర్జున్, బాదుల్లా, రాయల్ బాబు, గులాం గౌస్, శంకరాపురం సింధు, సాయిబాబా, ఎం రాజగోపాల్, విజయ్ గౌడ్,మురళి, శ్రీరాములు,బన, ఎల్లారెడ్డి,గురు ప్రసాద్, ఆమంచి రాజేష్,మహిళా నాయకురాలు టి పి సుబ్బమ్మ పత్తి రాజేశ్వరి, మరియలు, రత్నకుమారి, ఉమామహేశ్వరి, స్వర్ణకుమారి, మల్లేశ్వరి, మేరీ, రామలక్ష్మమ్మ, సుజిత, శ్వేత, శివమ్మ, నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.






## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా శోభాయాత్ర లో

# కన్నుల విందుగా చత్రపతి శివాజీ శోభాయాత్ర.




- ప్రత్యేక ఆకర్షణగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ,శ్రీనివాసులు రెడ్డి

**కడప బ్యూరో పెన్ పవర్ ఫిబ్రవరి 16.** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్ర ఉత్సవాలు ఘనంగా ప్రారంభించబడిన కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి కలిసి కడప బిల్డప్ దగ్గరలోని అంబా భవాని టెంపుల్ దగ్గర నుండి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ శోభాయాత్రను అత్యద్భుతముగా, కన్నుల విందుగా, రమణీయముగా చత్రపతి శివాజీ యొక్క విలువలను తెలుసుకుంటూ, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వేలాదిమంది యువకులు ,ఉత్సాహవంతులు, మేధావులు, రాజకీయ నాయకులు ,నగరంలో డివిజన్ నాయకులు, టిడిపి కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శోభాయాత్రను అత్యద్భుతముగా నిర్వహించారు.









ఈ కడప నగరంలో నిర్వహించిన చత్రపతి శివాజీ జయంతి శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా ఎమ్మెల్యే దంపతులు, మాధవి అక్క వాసు అన్న కొందరేమో అక్క బావ, కొందరేమో అన్నా వదిన, అనుకుంటూ చత్రపతి శివాజీ శోభాయాత్రలో భక్తులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

## గూడూరు జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మద్రస జల్సా కార్యక్రమం

**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ ఫిబ్రవరి 16.**ఆదివారం గూడూరు లోనీ స్థానిక షాదిమంజిల్ నందు గూడూరు జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో దీనియాత్ మక్తబ్ జల్సా కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కమిటీ పెద్దలు మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా కమిటీ ఆధ్వర్యంలో 1 వ తరగతి నుండి 10 వ తరగతి పిల్లల కు ఉచితంగా ఖురాన్ పఠనం నేర్పించడం జరుగుతుందని.ఇప్పటి వరకూ 100 మంది పిల్లలు పూర్తి ఖురాన్ పఠనం నేర్చుకున్నారని తెలిపారు,ఖురాన్ నేర్చుకున్న పిల్లలు డయాస్ మీద చాలా చక్కగా ఖురాన్ పఠనం చేశారు.పెద్దలు మాట్లాడుతూ ప్రపంచపు విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యా కూడా నేర్చుకునే లాగా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు.ఆధ్యాత్మిక విద్య ద్వారా తల్లిదండ్రుల యొక్క విలువ,గురువుల మీద గౌరవం అలవరుచుకుంటారని అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులో ఇంకా ఎక్కువ సంఖ్యలో పిల్లలకు ఖురాన్ పఠనం నేర్పించే ప్రయత్నం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి కమిటీ పెద్దలు, మత గురువులు,స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.





# పేదల బడ్జెట్ కాదు ఇది కార్పొరేట్ల బడ్జెట్

# వామ పక్ష నాయకులు



**టౌన్ రిపోర్టర్ గూడూరు,పెన్ పవర్,ఫిబ్రవరి 16.**కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని ఇది కార్పొరేట్ల బడ్జెట్ అని సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఏ విధంగా ఏమాత్రం ఉపయోగపడేగా లేదని సి.పి.ఎం.నాయకులు తీవ్రంగా విమర్శించడం జరిగింది.గూడూరు లో స్థానిక మాయాబజారు లోని సి.పి.ఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం వామపక్ష పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం సి.పి.యం గూడూరు శాఖ కార్యదర్శి జోగి.శివకుమార్ అధ్యక్షతన జరిగింది.నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొదటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో అన్యాయం చేస్తూనే ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి కూడా ఈ బడ్జెట్ పై మాట్లాడకపోవడం అత్యంత దారుణమని అన్నారు.అలాగే ఖనిజ సంపద కార్పొరేట్లకు అప్పగించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగానికి తీరని అన్యాయం చేయడం జరిగిందన్నారు.ఈ నెల 20వ తేదీ గూడూరు పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరుగుతుందని, ప్రజాసంఘాలు, అభిమానులు,సానుభూతి పరులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏకగ్రీవంగా రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాలు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం.నాయకులు బి.వి. రమణయ్య,ఎస్.సురేష్, పుట్టా శంకరయ్య, పామంజి మణి,బి. చంద్రయ్య,ఆర్.శ్రీనివాసులు గుర్రం రమణయ్య, అడపాల ప్రసాద్, సీ.పి.ఐ.నాయకులు జి.శశికుమార్, ఏంబేటి చంద్రయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10.00 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్
- ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437
- డీఆర్వో విశ్వేశ్వర నాయుడు

**పెన్ పవర్ కడప, ఫిబ్రవరి 16:** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారులి

"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పీ జీ ఆర్ ఎస్)" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10.00 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు

ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

# శ్రీకాళహస్తి రాధా రంగా మిత్రమండలి, జనసేన ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వారి 554 వ జయంతి వేడుకలు...



**శ్రీకాళహస్తి/ ఫిబ్రవరి 16 పెన్ పవర్ ప్రతినిధి :**ఈరోజు రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయలు వారి 554వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి అద్యక్షులు సిద్దులు ప్రసాద్ మరియు ఐటి కో ఆర్డినేటర్ కవాలి శివ కుమార్

పట్టణ అధ్యక్షులు తోట గణేష్ పలువురు బలిజ నాయకులు రిటైర్డ్ ఎస్ బి ఐ మేనేజర్ పగడాల సుధాకర్ ఎల్ఐసి సుబ్బారావు బలిజ నాయకులు ఉప్ప కృష్ణయ్య ప్రసాద్ గారు, నరేంద్ర సాగి సతీష్, జాజాల ముని, డుమ్ము రాయల్, పసుపులేటి నవీన్ కుమార్, రమణ మురళి, గడ్డం కృష్ణతేజ, చింతపొడి లోకేష్, తోటగణేష్, కావలి శివకుమార్, తుపాకుల లోకేష్, పసుపులేటి గోపి బాలాజీ, పలువురు బలిజ నాయకులు పాల్గొన్నారు.

# హెూంమంత్రి కి గుడిమల్లం బ్రహ్మోత్సవాలకు అహ్వానించిన బత్తుల గిరి నాయుడు.

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 16.**శ్రీ కాళహస్తి నియోజకవర్గంలోని ప్రముఖ పురాతన శివాలయం అయినా శ్రీ పరశు రామేశ్వర మహాశివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అదేశాలతో రాష్ట్ర హెూంమంత్రి వంగలపుడి అనిత ను ఆలయ మాజీ చైర్మన్ బత్తల గినాయుడు అహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మన కడప రాజీవ్ పార్క్ లో చిన్నారులు..



**పిల్లలు బాగా ఆడుకుంటున్నారు మనోజ్ రెడ్డి..**

**సెల్లులు వద్దు పార్కులే ముద్దు....**

**మానసిక ఉల్లాసానికి సండే పార్కులు,**

**కడప పెన్ పవర్ ఫిబ్రవరి 16.** చిన్నారులు కాస్త ఎక్కువగా ఇష్టపడేది పార్కులు.. మరియు ఆటలు, మరి ఏమో

నర్సరీ, ఎల్కేజీ నుంటే హెూంవర్కులు ,నిత్యము కనీసము 100 అడుగులు స్థలముకూడా లేని నర్సరీ పాఠశాలలో చదువుతున్న రోజుల్లో పిల్లలు ఆరోగ్యాన్ని కాపాడవలసిన తల్లిదండ్రులు కనీసం వారంలో ఒక రోజైన అందరికీ అందుబాటులో ఉన్న కడప నగరంలోని రాజీవ్ మార్గంలో ఉన్న రాజీవ్ పార్క్, నగర ఔట్స్కస్ లో ఉన్న నగరవణంలోనికి ఆదివారం రోజు చిన్నారుల యొక్క సంతోషం అంతా ఇంతా కాదు. మాకు సెల్లులు వద్దు ఆటలే ముద్దు అంటూ, ముక్కుపచ్చలారని ఒకటి రెండు సంవత్సరాల పిల్లలు కూడా స్థానిక



నగర పరిధిలో ఉన్న రాజీవ్ పార్క్

తల్లిదండ్రులు వృద్దులు చిన్నారులు అనేకమందికి ధ్యానము, చిన్నారులకు అనేకమందికి రకరకాల ఆటలు, జారుడు బండలు, డబల్ బ్యాలెన్స్, ఆహ్లాదకరమైన ఫ్రీ ఆక్సినేటెడ్ జోన్స్,

పకృతిలో తిరుగుతుంటే అదోరకమైన అనుభూతి, పిల్లల ఎంజాయిమెంట్స్,

మనము పిల్లలకు చేయవలసింది కేవలం వారి యొక్క ఆరోగ్యాన్ని మాత్రమే కాపాడాలి, అలాంటప్పుడు కనీసం వారానికి ఒకసారి పార్కులకు తీసుకువెల్లి

వారి యొక్క సంతోషానికి అవధులుతో కూడిన పార్కులలో దగ్గరుండి వారిని చూసుకుంటూ మానసిక ఉల్లాసానికి ఆరోగ్యకరమైన శారీరక నిర్మాణానికి



మనము ఆ చిన్నారులను కచ్చితంగా పార్కులకు తీసుకువెళ్లి ఆలనా పాలనా చూసుకుంటూ పిల్లలను ఆడించడం మన ప్రథమ కర్తవ్యము. అందులో భాగంగా

ఓ తల్లిని పలకరించగా ఇంటిదగ్గర అన్నము వద్దు . పార్కులే ముద్దు అంటున్న చిన్నారులను మన కన్నులకు

కట్టినట్టుగా చూపించే చిత్రాలు ఓ పార్కులో సన్నివేషంలో మనకు కనపడుతున్నాయి. ఓ ముక్కు పచ్చలారని చిన్నారి రిక్కీ బాయ్ కేరింతలు కొడుతూ జారుడుబండలో ,ఊగుతూ, ఉంటే ఆ తల్లిదండ్రులకు సంతోషానికి అవధులు లేకుండా ప్రతి ఆదివారము పిల్లలకు కచ్చితంగా టైం కేటాయించి పార్కులకు తీసుకు వెళ్తాము అని మనోజ్ రెడ్డి అనే తండ్రి సెలవిచ్చాడు, అలాగే ఓ పార్కులో

20 మంది స్టూడెంట్ లను తీసుకువచ్చి సండే హ్యాపీగా గడపాలి పిల్లలతో ముచ్చటగా మాట్లాడాలి అంటూ ఓ పాఠశాల నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయ సెక్రటరీ సువర్ణ సెలవిచ్చారు. మన ప్రభుత్వం వారు అనేక పార్కులు ఇచ్చారు మంచి వాతావరణంతో ఉన్నది మంచి ఆక్సిజన్ తీసుకోవాలి . శారీరక ఎదుగుదలకు పార్కులు ఎంతో ముఖ్యమైనవి. మనసుకు ఆహ్లాదకరమైనవి, కావున మీ పిల్లను కూడా అలా పార్కులకు తీసుకువెళ్లి సంతోషంగా తిరిగి రండి.....














# నారా లోకేష్ కు స్వాగతం పలికిన బొజ్జల సుధీర్ రెడ్డి.







**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 16.**నెల్లూరు జిల్లా పర్యటనకు అమరావతి నుంచి రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర ఐటి,విద్యశాఖ మంత్రి నారా లోకేష్ కు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారిని శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆహ్వాన పత్రికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, తిరుపతి పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు అక్షింతల కృష్ణా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

